సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..
epaper.manachourasta.com

# మన చౌరాస్తా
The Complete News way

చాన్సుల కోసం ఆరాటం
- కృతి శెట్టి అందాల ఆరబోత
- జోరుగా ఫొటో షూట్‌లు


4 లో

సంపుటి : 02 | సంచిక : 101 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం | 10.08.2025

Sunday special

గృహంలో గందరగోళం..

# ప్రేమ బంధంలో హింస



- రోజురోజుకూ పెరుగుతున్న కుటుంబ కలహాలు
- దాంపత్య జీవితం సాగాలంటే జాగ్రత్తలు అవసరం

3 లో

సోలార్ పవర్‌ప్లాంట్లు

## ఏర్పాటు కృషి

- ఇందిరా సౌర గిరిజల వికాస పథకం అమలును వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ల సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి



2 లో



2 లో

## సీఎం రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టిన మంత్రులు

wanted
విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..
మన చౌరాస్తా
The Complete News way



# పాలకుర్తిలో జంధ్యాల పౌర్ణమి వేడుకలు

**పాలకుర్తి, మన చౌరాస్తా:** జంజిరాల పౌర్ణమి (నూలు పోగుపౌర్ణమి)ని పురస్కరించుకొని శనివారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో పద్మశాలిలు భక్త మార్కండేయ మహర్షికి పట్టు వస్త్రాలను పద్మశాలి సంఘం నాయకులు పూజలతో సమర్పించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్, చిలుకమారి ఉప్పలయ్య ఇంటి నుండి పద్మశాలిలు బ్యాండ్ మేళాలతో గుడివాడ చౌరస్తాలో గల ఓంకారేశ్వర ఆలయం(పంచగుళ్ల) దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఆలయ అర్చకులు గంగు రఘు శర్మ ఆధ్వర్యంలో భక్త మార్కండేయ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మశాలీలు జంజిరాలను ధరించారు.





# సీఎంకు రాఖీ కట్టిన మంత్రులు

**హైదరాబాద్, మన చౌరాస్తా :**

రక్షా బంధన్ పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో సందడి నెలకొంది. మహిళా మంత్రులు, ఇతర ప్రతినిధులు పెద్దఎత్తున తరలిరావడంతో రాఖీ పండుగ కోలాహలంగా సాగింది. మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క ముఖ్యమంత్రి రాఖీ కట్టారు. మాజీ మంత్రి డాక్టర్ గీతా సీఎంకు రాఖీ కట్టి ఆశీర్వదించారు. వీరితో పాటు ఈ వేడుకలో పాల్గొన్న బ్రహ్మకుమారీస్ సోదరీమణులు ముఖ్యమంత్రిని కలిసి రాఖీ కట్టారు. అలాగే, మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత, బీసీ కమిషన్, విద్యా కమిషన్, శిశు సంక్షేమాభివృద్ధి కమిషన్, రైతు కమిషన్ కు చెందిన మహిళా ప్రతినిధులు, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావుతో పాటు మహిళా ప్రతినిధులు రేవంత్ రెడ్డికి రాఖీ కట్టారు.







## రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన ఝాన్సీ రెడ్డి

పాలకుర్తి, మన చౌరాస్తా: రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి శనివారం హైదరాబాద్‌లో రాఖీ కట్టారు. ఆమె ముఖ్యమంత్రికి తిలకధారణ చేసి, రాఖీ కట్టి, ఆయురారోగ్యాలు, సర్వాంగ సౌఖ్యం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం మిఠాయిలు తినిపించి సోదరభావాన్ని వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఆప్యాయంగా ఝాన్సి అక్క బాగున్నవా? అని అడిగి, రాఖీ పండుగ శుభాకాంక్షలు అందించారు. రాఖీ పండుగ సోదరుడు సోదరి అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఇది పరస్పర ప్రేమ, రక్షణ, విశ్వాసానికి ప్రతీక అని సీఎం తెలిపారు.





# మానసిక వికలాంగ పిల్లలతో..

హనుమకొండ, మన చౌరాస్తా : హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని మానసిక వికలాంగ పిల్లలతో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం రాఖీ పౌర్ణమి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో చిన్నారులతో రాఖీ కట్టించుకున్నారు. చిన్నారులకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయ అనురాగాలకు ప్రతీక అయిన రాఖీ పండుగను చిన్నారులతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే కడియం తెలిపారు.





## సోలార్ పవర్‌ప్లాంట్లు
# ఏర్పాటు కృషి

- ఇందిరా సౌర గిరిజల వికాస పథకం అమలును వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**జనగామ, మన చౌరాస్తా :** సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ వీసీలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫారుకి, రెడ్కో సీఎండీ అని తదితరులు పాల్గొనగా.. క్యాంపు ఆఫీస్ నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాద్ నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్ కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నాం అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు , ఉన్నత విద్యాసంస్థల భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిందని, ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని..కలెక్టర్లు వారంలోగా వివరాలు పంపాలన్నారు.

మన చౌరాస్తా
The Complete News way
10.08.2025 ఆదివారం
Mana Chourasta


**Sunday special**



## గృహంలో గందరగోళం..

# ప్రేమ బంధంలో హింస

- రోజురోజుకూ పెరుగుతున్న కుటుంబ కలహాలు
- దాంపత్య జీవితం సాగాలంటే జాగ్రత్తలు అవసరమే..!

**సమాజంలో** ఏమి జరుగుతోంది.. ముఖ్యంగా మహిళల విషయంలో? ఈరోజు సమాజంలో, ముఖ్యంగా భారత్‌లో చాలా మంది మహిళలు భావోద్వేగం, మానసిక ఒత్తిడి, అసంతృప్తి, సామాజిక ఒడిదుడుకుల తాలూకు తీవ్ర పరిస్థితుల వైపు నెట్టబడుతున్నారు. ఇవి అనుకోని ఘటనలు కావు. ఇవి సమాజపు విలువల్లో జరుగుతున్న ప్రమాదకరమైన మార్పులు, అవి ఆధ్యాత్మిక ధర్మాన్ని కోల్పోయిన ఆధునికత, డిజిటల్ ప్రభావం వల్ల వస్తున్నాయి.

### బాధ్యత ఎవరిది..?

ఇది మహిళలను లేక పురుషులను నిందించాల్సిన విషయం కాదు. ఇద్దరూ కూడా ప్రభావితులవుతున్నారు. కానీ వేరే వేరే రూపాల్లో అయితే ఒక గాఢమైన నిజం అర్థం చేసుకోవాలి. డిజిటల్ యుగంలో మహిళలు మొదటి బలులు. కానీ, విపరీతమైన నిర్ణయాల ఫలితంగా వారు తప్పిదం చేసిన వారిలా లేదా నిందితుల్లా మారుతున్నారు. ఇలాంటి చర్యల వెనక అసలు కారణం ఏమిటో చాలామంది గుర్తించలేరు. అదే సోషల్ మీడియా, భావోద్వేగ ప్రేరణలు, సంస్కృతికి వ్యతిరేకమైన ప్రోపగాండా. ఇవన్నీ వ్యూహాత్మకంగా బయటి శక్తులు లేదా శత్రు దేశాలు ఉపయోగిస్తున్నాయి. ఇదీ మన కుటుంబ వ్యవస్థను తుడిచిపెట్టడానికి ఈ రకమైన వ్యూహం మొదలవుతుంది. ఒక మహిళను భావోద్వేగంగా అస్థిరం చేయడం ద్వారా, మన కుటుంబ వ్యవస్థను బలహీన పరిచి తద్వారా దేశవ్యాప్తంగా ఆందోళనకు గురి చేసే అవకాశం కావచ్చు భర్తలు భార్యలను చంపడం లేదా భార్యలు భర్తలను చంపడం అనేది ఒక హీనమైన , క్రూరమైన, నేరచర్య మాత్రమే కాకుండా, సమాజంలోని మారుతున్న విలువలపై, మానసిక ఆరోగ్యం, కుటుంబ సంబంధాలు, నైతికతపై కూడా బలమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది దేనికి సంకేతమో, దాని వెనుక ఉన్న సామాజిక, మానసిక, కుటుంబ విలువలు, ఆర్థిక అంశాలపై ఆధారపడి ఉంటుంది.

### చంపడం.. దేనికి సంకేతం?

ఇటీవలకాలంలో కుటుంబాల్లో జరుగుతున్న హత్యలు, ముఖ్యంగా భార్యాభర్తల మధ్య చోటుచేసుకునే హింసాత్మక చర్యలు, సమాజాన్ని తీవ్రంగా కలవరపెడుతున్నాయి. ఇది కేవలం వ్యక్తిగత సమస్య కాదు, ఇది ఒక సామాజిక సమస్య, సమాజంలోని విలువల బలహీనత, ఒకరిపై ఒకరికి ఆప నమ్మకం, మనుషుల మానసిక స్థితి దిగజారటం, న్యాయ వ్యవస్థపై చులకన భావం, ఏమి చేసిన ఏమి కాదు మొదలైన అంశాలపై స్పష్టమైన సంకేతం.

## కలహాలు కారణాలివే..

**దాంపత్య కలహాలు :** తరచూ వివాహం తర్వాత అభిప్రాయ భేదాలు, ఎగిరిపోయే విశ్వాసం, స్వేచ్ఛ జీవితం కోరుకోవడం, హింసకు దారితీస్తున్నాయి.

**ఆర్థిక ఒత్తిడులు :** డబ్బు తగాదాలు, ఉద్యోగ రాహిత్యం, అడంబర జీవితాన్ని కోరుకోవడం, అప్పుల భారంతో మనస్తాపం ఏర్పడి, హింసకు దారితీస్తుంది.

**బహిరంగ సంబంధాలు :** అన్య వ్యవహారాలు అనుమానాలకు, అక్రమ సంబంధాలకు, పగలను పెంచుతూ హత్య వరకు దారి తీసే అవకాశాలు పెరుగుతున్నాయి.

మెంటల్ హెల్త్ : డిప్రెషన్, మానసిక రుగ్మతలు, ఒత్తిడి, మానసిక నియంత్రణ లేకపోవడం వల్ల అనేకమంది హింసాత్మకంగా మారుతున్నారు.

**సోషల్ మీడియా ప్రభావం :** చాలా సందర్భాల్లో అక్రమ సంబంధాలకు (Extramarital Affairs) సోషల్ మీడియా కూడా ఒక ప్రధానమైన కారణంగా మారుతోంది. ఇది పూర్తిగా సోషల్ మీడియా తప్పు అనీ ఆనలేం కానీ ఇది అక్రమ సంబంధాల ప్రారంభానికి, కొనసాగింపునకు, సహకరించే మాధ్యమం అవుతుంది.

**పాత సంబంధాలు :** ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు, గెట్ టుగెదర్ ద్వారా పాత ప్రేమికులు, స్నేహితులు కనెక్ట్ అవుతూ ఉంటారు. 'నమస్తే.. చాలాకాలం అయ్యింది!' అంటూ మొదలయ్యే చాటింగ్... పలు సందర్భాల్లో అక్రమ భావాలకు దారితీస్తుంది.

**ప్రైవేసీ ఎక్కువై :** పర్సనల్ చాటింగ్, డైరెక్ట్ మెసేజ్‌లు ద్వారా ఎవరికి తెలియకుండా సంబంధాలు పెట్టుకోవడం. డేటా డిలీట్ చేయడం, హైడ్ చేయడం సులభం.

**ఆన్‌లైన్ లో తృప్తి వెతకడం :** భార్యాభర్తల మధ్య ప్రేమ లోపించితే లేదా మనస్పర్థలు పెరిగితే, కొంతమంది సోషల్ మీడియాలో 'మరొకరి' ద్వారా అనుభవాలను పంచుకుంటారు. అలా అనుబంధంగా మొదలై, అక్రమంగా మారే అవకాశముంది.

**డేటింగ్ యాప్స్ :** చాలా మంది పెళ్లైన వారు కూడా Tinder, Bumble మొదలగు డేటింగ్ మాధ్యమాలను వాడుతుండడం కనిపిస్తుంది. ఇది దాంపత్య నమ్మకాన్ని దెబ్బతీయగలదు.

**ఆత్మవిశ్వాసంపై ప్రభావం :** ఇతరుల లైఫ్‌స్టైల్‌ను చూసి తమ జీవితం తక్కువగా అనిపించడం. డిప్రెషన్, ఒత్తిడి, ఒంటరితనం వంటి సమస్యలు పెరుగుతుంటాయి.

**అభిప్రాయ భేదాలు :** ఇతర వ్యక్తులతో పోల్చుకోవడం, ముక్కు మొఖం తెలియని వారితో తమ రహస్యాలను పంచుకోవడం.

## ఇది దేనికి సంకేతం?

సామాజిక విలువల పతనం. ప్రేమ, సహనంతో నడవాల్సిన కుటుంబ బంధాలు స్వార్థం, అహంకారం వల్ల హింసకు వేదికవుతున్నాయి. మనిషి నైతికతను కోల్పోయి, శారీరక లేదా ఆర్థిక పరంగా మాత్రమే జీవితాన్ని చూస్తున్న పరిస్థితి ఇది. మానవ సంబంధాల పట్ల అవమానభావం ప్రేమ, గౌరవం లేని సంబంధం మనుషులను హింసకర మార్గం వైపు నడిపిస్తుంది. కుటుంబ వ్యవస్థ సంక్షోభం పాత తరం విలువలు తగ్గిపోతూ, ఆధునిక జీవిత పద్ధతులు సంబంధాలను మరింత మసిబారుస్తున్నాయి.



## దాంపత్య జీవితం బలంగా కొనసాగించాలంటే...

1.సమయాన్ని ఇవ్వడం, ప్రేమను వ్యక్తపరచడం, కలిసి గడపడం. రోజు పని ఒత్తిడిలోనైనా భార్యభర్తలు ఒకరికొకరు సమయం కేటాయించాలి. ఒకరిపై ఒకరు ప్రేమ పూర్వకంగా మాట్లాడుకోవాలి. ప్రేమలో ఉన్నా.. చెప్పకుండా ఉంటే నిశ్శబ్దంగా మారుతుంది. చిన్న చిన్న విషయాల్లో కూడా 'నీవు నాకు ముఖ్యమైనవాడివి /దానివి' అనే భావనను వ్యక్తపరచండి. చిన్న చిన్న విషయాల్లో మాట్లాడటం, కలిసి భోజనం చేయడం, సరదాగా తిరగడం బంధాన్ని బలపరుస్తుంది.

2.ఓపికతో వినడం.. ఎదుటివారు చెప్పింది అర్థం చేసుకోవాలంటే మొదట మనం వినాలి. దంపతుల మధ్య సందేహాలు, బాధలు ఎదురయ్యినప్పుడు మనస్ఫూర్తిగా మాట్లాడాలి. మనస్పర్థలు సహజం, కానీ తీవ్రంగా కాకుండా సున్నితంగా మాట్లాడటం చాలా ముఖ్యం. కోపంగా ఉన్నప్పుడు మాట్లాడటం కాకుండా, ప్రశాంతంగా మాట్లాడటానికి వేచిచూడాలి.

3.నమ్మకం – సంబంధానికి మూలస్తంభం. అనుమానం పాత రోగం అనీ ఊరికే అనలేదు, కాబట్టి అనుమానాలకు తావు లేకుండా ఒకరిపై ఒకరికి నమ్మకం కలిగే విదంగా మసలు కోవాలి, అనుమానాలు పెరిగితే బంధం బలహీనమవుతుందిబహిరంగంగా మాట్లాడటం, పాతివ్రతం లేదా గోప్యతను కాపాడటం ద్వారా భరోసా పెరుగుతుంది.బంధానికి బలమైన పునాది నమ్మకమే. గోప్యత అవసరమే కానీ, దానిలో అబద్ధాలు లేకుండా ఉండాలి.

4.గౌరవం.. పరస్పర గౌరవం.. ఎదుటివారి అభిప్రాయాలను అవమానించకుండా గౌరవించాలి. తక్కువ చేసి మాట్లాడటం, నిర్లక్ష్యం చూపడం అనేవి సంబంధాన్ని దెబ్బతీయవచ్చు.

5. ప్రేమ చూపించడం.. ప్రేమ చూపించేందుకు గొప్ప పనులు అవసరం లేదు. చిన్ననవ్వు, చిన్న చిన్న బహుమానాలు, ప్రేమను మాటలతో, పనులతో వ్యక్తపరచడం ముఖ్యం. కౌగిలించుకోవడం, చేతిని పట్టుకోవడం వంటి చిన్న కానీ ఆప్యాయ భావాలు బంధాన్ని బలపరుస్తాయి. శారీరక బంధాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. అది ప్రేమను మరింత దూరం పెంచుతుంది.

6.బాహ్య సంబంధాలకు బంధనాలు పెట్టాలి. అనవసర వ్యక్తులతో ఎక్కువ గాఢత పెరగకూడదు. అటువంటి సంబంధాలు నెమ్మదిగా అక్రమ బంధాలకు దారి తీయవచ్చు. భార్య దగ్గర భర్త గానీ, భర్త దగ్గర భార్య గాని ఇతరులను పొగడటం చేయవద్దు, మర్యాద, గౌరవం ఎల్లప్పుడూ ఇవ్వాలి. ప్రైవేట్ గా గానీ, పబ్లిక్ లో గానీ అవమానపరచకూడదు. వారి అభిప్రాయాలు, హక్కులను గౌరవించాలి.

7.ఆర్థిక పరస్పర స్పష్టత. ఆర్థిక సంబంధమైన విషయాల్లో స్పష్టత అవసరం. అప్పులు, ఖర్చులు, ఆదాయాలపై ఓపికతో ఒకరితో ఒకరు చర్చించాలి. డబ్బు విషయంలో దాచిపెట్టడం, మోసం చేయడం బంధాన్ని చీల్చుతుంది.

8.పరిష్కార దృక్పథం. గొడవల్ని ఎత్తిచూపకుండా, తీర్చడం. తేడాలు రావడం సహజం. వాటిని చర్చించాలి బహిష్కరించకూడదు. ఎవరు గెలిచారనేది ముఖ్యం కాదు, సమస్యకు పరిష్కారం కనుగొనడం ముఖ్యం. కేవలం వినటం కాదు అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలి. మాట్లాడే అవకాశం ఇవ్వాలి. 'నీవు చెప్పేది నాకు ముఖ్యం' అనే భావన కలగాలి.

9.శారీరక, భావోద్వేగ అనుబంధం. శారీరక బంధం ఓ సహజమైన భాగం. శారీరక బంధంను ఒక సెక్స్ క్రీడ గా చూడకుండా మానసిక క్రీడగా భావిస్తూ భావోద్వేగంగా దగ్గరగా ఉండటం కూడా అవసరం. సహజ జీవనశైలి (Balance in Life) పని, కుటుంబం, సమాజం అన్నిటికి సమతుల్యత అవసరం. ఒకరిపై ఒత్తిడి లేకుండా సంతోషంగా కలిసి జీవించాలి. ఇతరుల మాటలు, కుటుంబ జోక్యాలు మీ వ్యక్తిగత బంధాన్ని ప్రభావితం చేయకుండా చూసుకోవాలి. సోషల్ మీడియా లేదా అసత్య సంబంధాల వల్ల దూరం రాకూడదు.

దాంపత్య జీవితం దేవునిచ్చిన వరం. దాన్ని ప్రేమగా, బాధ్యతగా కాపాడాలి. దాంపత్య జీవితం బలంగా ఉండాలంటే.. ఒకరిని అర్థం చేసుకోవాలనే ప్రయత్నం ప్రేమగా, ఓర్పుగా, నమ్మకంగా ఉండాలనే సంకల్పం అవసరం. ఇవి పాటిస్తే మీ బంధం శక్తివంతంగా, శాశ్వతంగా సాగుతుంది. 'సాఫల్యం, సంపద, స్థానం కన్నా.. ప్రేమతో నిండిన జీవితం గొప్పది.' భార్యాభర్తల బంధం నమ్మకానికి కట్టడి, ప్రేమకి ఆధారం, గౌరవానికి అడ్డుపడని అనుబంధం కావాలి.

- వ్యాస కర్త : జుట్టు చంద్రశేఖర్
సెల్ :9059505969





# హ్యాపీ బర్త్‌డే బావ గారూ

## మహేశ్‌కుమార్ పుట్టిన శుభాకాంక్షలు


టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్ బాబు నేడు 50వ వసంతంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదికగా విషెస్ వెల్లువెత్తుతున్నాయి. అభిమానులతో పాటు సినీ ప్రముఖులు, కుటుంబ సభ్యులు సోషల్ మీడియా వేదికగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబుకు ఆయన మరదలు, ప్రముఖ నటి శిల్పా శిరోద్కర్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. 'పుట్టినరోజు శుభాకాంక్షలు బావగారు. మీ మంచితనంతో మాకు ఎప్పుడూ స్ఫూర్తినిస్తుంటారు. ప్రతి సంవత్సరం మీకు ఇలాగే మంచి జరగాలని కోరుకుంటున్నాను. లవ్ యూ' అంటూ శిల్పా రాసుకొచ్చింది. దీనితో పాటు ఒక ఫొటోను జత చేసింది. ఇక శిల్పా పోస్ట్ చేసిన ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

### ఎస్ఎస్ఎంబీ 29 అప్ డేట్

ఇక సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా దర్శకుడు రాజమౌళి అతని తదుపరి సినిమా గురించిన అప్‌డేట్‌ను విడుదల చేశారు. శనివారం సినిమా పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సినిమాకు సంబంధించిన మొదటి రివీల్ నవంబర్ 2025లో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా 'గ్లోబ్ ట్రాట్టర్' అనే హ్యాష్‌టాగ్‌ను ఇచ్చారు. పోస్టర్‌లో మహేష్‌బాబు మెడలో త్రిశూలం, నంది ఉన్న లాకెట్ ధరించి కనిపించారు.








# మాస్ రవితేజ టీజర్ వచ్చేసింది..

మాస్ మహారాజ కథానాయకుడు రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రయూనిట్. నేడు రాఖీ పండుగా సందర్భంగా మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ మూవీ టీజర్‌ను ఆగష్టు 11న ఉదయం 11.08 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.



## చాన్సుల కోసం

# కృతి ఆరాటం

ఉప్పెన సినిమాతో మెగాస్టార్ మనసు దోచిన ఈ బ్యూటీ.. చిరు ఆన్ స్టేజ్ చెప్పినట్టు.. ఇండస్ట్రీలో ఎక్కడికో వెళ్లిపోతుందని అందరూ అనుకున్నారు. కానీ చివరికి ఎక్కడికీ పోకుండా సినిమా అవకాశాలే లేకుండా.. మిగిలిపోయారు. వరుస ఫ్లాప్‌లతో సతమతమవుతూ.. మేకర్స్ వైపు అవకాశం కోసం ఆశగా చూసే వరకు పరిస్థితి తెచ్చుకున్నారు. అయితే ఇలాంటి ఈ సిట్యువేషన్‌లో.. కృతి షెట్టి ఓ ఫోటో షూట్‌తో కాస్త బోల్డ్ గా కనిపించారు. తాను హద్దులు దాటేందుకు రెడీ అన్నట్టుగా మేకర్స్ కు హింట్ ఇచ్చారు. ఆ ఫోటోలతో నెట్టింట కూడా తెగ వైరల్ అవుతున్నారు. కానీ అవే ఫోటోలతో మేకర్స్ మైండ్‌లో రిజిస్టర్ అయ్యారా? లేదా అనేది ఇక్కడ పాయింట్. పాన్ ఇండియా సినిమాలు.. మార్కెట్ అంచనాలు.. ప్రేక్షకుల నాడీని పట్టుకోడాలు.. ఓ సినిమా తెరకెక్కించేందుకు.. ఆ సినిమాలో ఆర్టిస్టులను క్యాస్ట్ చేసేందుకు... ఇలాంటి అంశాలనుపట్టుకునే మేకర్స్ ఇప్పుడు ఈమె బోల్డ్ ఫోటోలను చూసి ఛాన్స్ ఇస్తారా? లేక టూ లేట్ అంటూ.. లైట్ తీసుకుంటూరా? అనేది ఇక్కడ పాయింట్. అయితే మేకర్స్ పాయింట్ ఆఫ్ వ్యూను పక్కక పెడితే.. ఇప్పుడు అందాలు ఆరబోసి ఏం లాభం అనేది నెటిజన్స్ కామెంట్. ప్రస్తుతం సోషల్ మీడియా ఖాతాలలో గ్లామర్ ఫోజులతో మెంటలెక్కిస్తోంది ఈ వయ్యారి. ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ చూసి షాకవుతున్నారు నెటిజన్స్. ప్రస్తుతం కృతికి తెలుగులో ఒక్క సినిమా ఛాన్స్ రావడం లేదు. కానీ తమిళం, మలయాళంలో మాత్రమే ఈ అమ్మడు అవకాశాలు అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంటుంది. మరోవైపు నెట్టింట గ్లామర్ ఫోటోలతో రచ్చ చేస్తుంది.